జేత్యతండాలో ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

దేవరకొండరూరల్, ఏప్రిల్ 17 : దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని జేత్యతండాలో ఆభయాంజనేయస్వామి ఆలయం ప్రారంభోత్సవం, ధ్వజస్తంభ, ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని ఇద్దంపల్లి గ్రామంలోని సీతారామచంద్రస్వామి కల్యాణమహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఆయన వెంట మల్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ధర్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నూతనఘంటి రఘు, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

నకిరేకల్ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మోదీ మోసగాడు.. బీజేపీకి ఓటేయొద్దు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నకిరేకల్, ఏప్రిల్ 17: నరేంద్రమోదీ మోసగాడు.. బీజేపీకి ఓటేయొద్దని, ఎన్నికల ముందు హామీల ఆశ జూపి గెలిచిన తరువాత వాటిని విస్మరిస్తారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నకిరేకల్ సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామన్యులపై ధర భారం మోపుతున్నాడని విమర్శించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నాయకులు కందాల ప్రమీల, బొజ్జ చిన్నవెంకులు, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, తాజేశ్వర్, కృష్ణ, లూర్దు మారయ్య, నాగమణి పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై కేసు

రేషన్ దుకాణం తనిఖీ చేస్తున్న ఆర్ఐ

గుర్రంపోడ్, ఏప్రిల్ 17:మండలంలోని ఘాసీరాంతండా డీలర్ మెగావత్ లక్ష్మీపై 6(ఏ) కేసు నమోదు చేసినట్లు నాంపల్లి సివిల్ సప్లయ్ ఆర్ఐ హబీబ్ తెలిపారు. బుధవారం ఘాసీరాంతండా రేషన్ దుకాణం ఆర్ఐ తనిఖీ చేయగా బియ్యంలో వ్యత్యాసం ఉండడంతో నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం డీలర్‌పై కేసు నమోదు చేసి పై అధికారులకు నివేదిక అందించినట్లు ఆయన తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

డిండి, ఏప్రిల్ 17 : మండలంలోని చెర్కుపల్లి గ్రామ శివారులో బొలెరోలో అక్రమంగా తరలిస్తున్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం రెవెన్యూ అధికారులు బుధవారం పట్టుకున్నారు. చందంపేట మండలంలో కొనుగోలు చేసి తీసుకువస్తుండగా పట్టుకున్నామని డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీటీసీఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని డిండి పోలీస్ స్టేషన్‌కు తరలించి వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు డీటీసీఎస్ చెప్పారు.

నేడు ఆంజనేయస్వామి ఆలయంలో రథోత్సవం

మాల్,ఏప్రిల్ 17: చింతపల్లి మండలంలోని గొడకొండ్లలో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్, ఆంజనేయ స్వామి ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అంగిరేకులు గోపాల్ , యువసేన యూత్ అధ్యక్షుడు మల్లోజు జగన్ చారి, హనుమాన్ యూత్ అధ్యక్షుడు పోలే నరేశ్, శ్రీ సిద్ది వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గొట్టి పర్వతాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆంజనేయ స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

భవానీ రామలింగేశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం

ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేస్తున్న రాజుగౌడ్

మర్రిగూడ, ఏప్రిల్ 17: మండలంలోని వట్టిపల్లి గ్రామ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ రూ.50 వేల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ.50వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరసవాడ భిక్షం,ఉపాధ్యక్షుడు మల్గిరెడ్డి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నాగరాజు గౌడ్, కోశాధికారి ఎడ్ల కాశయ్య,కార్యవర్గ సభ్యులు సత్యనారి,రమేశ్, సత్తయ్య,మల్లేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-AI

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచింపడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటించండం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | సూర్యాపేట : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | కోదాడ : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | చౌటుప్పల్ : 9182777100 | చౌటుప్పల్ : 9182777630

కొండమల్లేపల్లి : సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో సీతారాములు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలూనాయక్

హాలియా : రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

మిర్యాలగూడ: కోదండరామాలయం స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కందూరు రఘువీర్‌రెడ్డి దంపతులు

కమనీయం..రాములోరి కల్యాణం

- నీలగిరిలో రెండో భద్రాద్రికి పోటెత్తిన భక్త జనం
- ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ హరిచందన
- కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి, ఏప్రిల్ 17: శ్రీరామ నవమిని వేడుకలు ప్రజలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రామగిరిలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణ వేడుకకు భక్తులు పోటెత్తడంతో రామనామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ తరుపున కలెక్టర్ దాసరి హరిచందన తమ నివాసలో పూజలు చేసి అక్కడ నుంచి అర్చక స్వాముల మంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాల మధ్య ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను అందజేశారు. ఆలయాల్లో కల్యాణోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించారు.

కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

రామగిరి సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవంలోరాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు, ఉమ్మడి జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేందర్‌కుమార్, అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు గరుడవాహన సేవ, రేపు రథోత్సవం

శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నల్లగొండలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం రాత్రి 7గంటలకు గరుడ వాహన సేవ, శుక్రవారం సాయంత్రం 6గంటలకు రథోత్సవం నిర్వహించనున్నారు.

- కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని చౌరస్తాలో గల సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో స్వామి వారి కల్యాణ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీలు దూదిపాల వేణుధర్‌రెడ్డి, న ల్లగాసు జాన్ యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ పాల్గొన్నారు.
- నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని అభయాంజనేయస్వామి, శివాలయాల్లో స్వామివార్లను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ దర్శించుకున్నారు. సీతారాముల కల్యాణమహోత్సవంలో పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో..

మిర్యాలగూడ : స్థానిక రెడ్డికాలనీలోగల కోదండరామాలయంలో బుధవారం సీతారాముల కల్యాణాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని వేలాదిమంది భక్తులు హాజరై తిలకించారు. కార్యక్రమంలో చెరుకుపల్లి కిరణ్, దివ్వేది ప్రవీణ్, రామాచారి, ఆలయ అధ్యక్షుడు పాదూరు ఇంద్రసేనారెడ్డి, పుట్ట దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

హాలియా : మండలంలోని అనుముల, హాలియా, కొత్తపల్లి, చల్మారెడ్డిగూడెం, హజారిగూడెం, నాయుడుపాలెం, రామడుగు, తదితర గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హాలియాలో జరిగిన సీతారాముల కల్యాణాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సందర్శించి స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమా నరేందర్‌రెడ్డి, ఎంపీపీ సుమతీపురుషోత్తం పాల్గొన్నారు.

- తిరుమలగిరి(సాగర్) : మండలంలోని చిల్కాపురం ఆలయంలో సీతారాముల స్వామివారి కల్యాణోత్సవానికి ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్సీ కోటిరెడ్డిని శాలువాతో సన్మానించింది. కార్యక్రమంలో అనుముల ఎంపీపీ సుమతీపురుషోత్తం, మాజీ ఎంపీపీ అల్లిపెద్ది రాజుయాదవ్,భక్తులు పాల్గొన్నారు.
- గుర్రంపోడ్ : మండలంలోని పద్దిరెడ్డిగూడెం, పిట్టలగూడెం గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ : రామలింగేశ్వర స్వామి ఆలయ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

హాలియా : సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

కనుల పండువగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

- పాల్గొన్న ఎమ్మెల్యే వేములవీరేశం దంపతులు

విగ్రహాలకు అభిషేకం చేస్తున్న భక్తులు

చిట్యాల, ఏప్రిల్ 17 : చిట్యాలలోని అంబేద్కర్ నగర్‌లో నిర్మించిన సీతారామ చంద్ర స్వామి ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చిట్యాల శివాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. చిట్యాల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ మౌనికాశేఖర్, పోకల దేవదాసు, ఎద్దులపురి కృష్ణ, వనమా వెంకటేశ్వర్లు, దాసరి నర్సింహ పాల్గొన్నారు. శివాలయం కల్యాణోత్సవంలో చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, జిట్ట పద్మాబొందయ్య, రెముడాల లింగస్వామి, పందిరి గీతారమేశ్, వనమా వెంకటేశ్వర్లు, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, తేరటుపల్లి హన్మంతు, పొన్నం లక్ష్మయ్య, పందిరి శ్రీనివాసులు, రెముడాల మధు పాల్గొన్నారు.

తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి విరాళం

చెక్కును అందజేస్తున్న రమేశ్ నాయక్

చందంపేట, ఏప్రిల్ 17 : చందంపేట మండలంలోని పొగిళ్లలో కొత్తగా నిర్మిస్తున్న తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేశ్‌నాయక్ రూ.1,00,116 చెక్కును ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏడ్పుల గోవిందుయాదవ్, మాజీసర్పంచ్ రవి, వెంకటయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత జనార్దన్ మృతికి ప్రముఖుల సంతాపం

బైక్‌ను ఢీ కొట్టిన కారు, ఇన్‌సెట్‌లో జనార్దన్‌రావు (ఫైల్)

నల్లగొండ, ఏప్రిల్ 17 : నల్లగొండ పట్టణ శివారులో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్ రా వు మృతి చెందడంతో పట్టణంలో పలువురు ప్రముఖులు తమ సంతాపం తెలిపారు. జనార్దన్‌రావు టీడీపీ ఆవిర్భావం నుంచి అందులో పనిచేసి చురుకైన నేతగా ఎదిగారు. 2018 శాసన సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి , బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ప్రధాన అనుచరుడిగా పేరు తెచ్చుకున్నాడు. గత మున్సిపల్ ఎన్నికల్లో శ్రీనగర్ కాలనీ 19వ వార్డు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జనార్దన్ రావు స్వగ్రామం నకిరేకల్ మండలం మంగళపల్లి. ఆయన మృతి వార్త తెలుసుకొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుండకండ్ల జగదీశ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జనార్దన్‌రావు మృత దేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో పాటు కౌన్సిలర్లు, వివిధ పార్టీ నేతలు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

జనార్దన్‌రావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- బంధువుల చావుకి వెళ్లొస్తుండగా ఘటన

చిట్యాల, ఏప్రిల్ 17 : బంధువుల చావుకి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పేరెపల్లి గ్రామానికి చెందిన రూపని యాదయ్య(58) చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో బుధవారం బంధువు చావుకి వెళ్లి తిరిగి తన ఇంటికి బైక్‌పై మధ్యాహ్నం బయల్దేరాడు. ఈ క్రమంలో వెలిమినేడు శివారులోకి చేరుకోగానే అతివేగంగా వెళ్తున్న తన వాహనాన్ని అదుపు చేయలేక రోడ్డు పక్కన ఉన్న చెట్టు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 17 : కనగల్ మండలం పర్వతగిరి గ్రామంలో శుక్రవారం ఉరేసుకొని యువతి ఆత్మహత్య చేసుకొంది. కనగల్ ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెనగాని కావ్య(20) రెండేళ్లుగా ఫిట్స్‌తో బాధపడుతూ తీవ్ర మనోవేదనకు గురైంది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది. మృతురాలి తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఎండిన పందిళ్లపల్లి చెరువు

- పదేండ్లలో మొదటి సారిగా అడుగంటిన భూగర్భ జలాలు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు
- రూ.80 లక్షలతో మినీ బ్రిడ్జిని నిర్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

మిర్యాలగూడ, ఏప్రిల్ 17 : పదేండ్లుగా నిండుకుండలా కళకళలాడిన పందిళ్లపల్లి చెరువు నేడు నీరు లేక ఎండిపోయింది. మిర్యాలగూడ పట్టణం, యాద్గార్‌పల్లి గ్రామ శివారులో ఈ చెరువు ఉంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో అతిపెద్దదైన పందిళ్లపల్లి చెరువు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మండలంలోని మేజర్ చెరువులన్నింటిలో నీరు అడుగంటి నెర్రెలు బారాయి. గత ప్రభుత్వం ఈ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా ఎంపిక చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టింది. బలహీనంగా ఉన్న చెరువు ప్రధాన కట్టను తిరిగి పునర్నిర్మాణం చేసింది. రూ.80 లక్షలతో మినీ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అలాగే 150 మీటర్ల పొడవైన బతుకమ్మ ఘాట్ నిర్మించింది.. చెరువు సమీపంలో ఉన్న ఉమా మహేశ్వరస్వామి ఆలయం నుంచి నల్లగొండ రోడ్డు వరకు రోడ్డు నిర్మించారు. ఈ చెరువులో తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోటింగ్ కూడా కొనసాగుతున్నది. నేడు నీరు లేకపోవడంతో బోటింగ్ కూడా నిలిచిపోయింది. నేడు చెరువు ఎండిపోయి బోసిగా ఉండడంతో ఇక్కడికి ఎప్పుడు వచ్చే ప్రజలు, పర్యాటకులు నిరుత్సాహంతో చూసి వెళ్తున్నారు.

పందిళ్లపల్లి చెరువు ఎండిపోవడంతో వృథాగా ఉన్న బోటింగ్ పార్కులో పడవలు

తొమ్మిది గ్రామాల పరిధిలో అడుగంటిన భూగర్భ జలాలు..

మిర్యాలగూడ పట్టణంలోని పందిళ్లపల్లి చెరువు సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో పరుచుకోని ఉండడంతో నీటి నిల్వ అధికంగానే ఉంటుంది. పదేండ్లుగా చెరువు నిండా నీరు ఉండి పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో భూగర్భజలాలు పుష్కలంగా పెరిగి రైతులు వరిసాగు చేసుకోగా ఆనందంగా పంటలు పండించుకున్నారు. నేడు చెరువు ఎండిపోవడంతో మిర్యాలగూడ పట్టణం, యాద్గార్‌పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండా, ఎర్రావులతండా, బాదలాపురం, అవంతీపురం, గూడూరు, కిష్టాపురం గ్రామాల పరిధిలో రైతులు భూగర్భజలాలు అడుగంటి పోవడంతో పంటలు సాగు చేయకుండా భూములను బీళ్లుగానే ఉంచారు. అలాగే మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం, చైతన్యనగర్, రాంనగర్, షాబునగర్ కాలనీల పరిధిలో చెరువు ఎండిపోవడంతో ఇండ్లలో ఉన్న బోర్లు సైతం ఎండిపోయి ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.

మిర్యాలగూడ : యాద్గార్‌పల్లి గ్రామ శివారులో ఎండిపోయిన పందిళ్లపల్లి చెరువు

నాడు 5వేలు.. నేడు 10 ఎకరాల్లోనే సాగు..

మిర్యాలగూడ పందిళ్లపల్లి చెరువు నిండుగా ఉన్నప్పుడు మిర్యాలగూడ పట్టణ శివారులోని పొలాలతోపాటు యాద్గార్‌పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లితండా, ఎర్రావులపాడు, బాదలాపురం, అవంతీపురం, గూడూరు, కిష్టాపురం గ్రామాల పరిధిలో చెరువు అలుగుల ద్వారా వస్తున్న వృథా నీటిని మోటార్ల ద్వారా పైప్‌లైన్ వేసుకోని పొలాలు పారించుకునేవారు. చెరువు ప్రభావం వల్ల బోరుబావుల్లో నీరు పుష్కలంగా లభించేది. చెరువు ఎండిపోవడం వల్ల ఈ యాసంగి సీజన్‌లో కేవలం చెరువు కట్ట వెంబడి పది ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేశారు. తొమ్మిది గ్రామాల పరిధిలో గతంలో 5వేల ఎ కరాల్లో వరి సాగు చేశారు. నేడు నీటి లభ్యత లేకపోవడంతో 5వేల ఎకరాలను రైతులు బీళ్లుగానే ఉంచారు. ఒక్క చెరువు ఎండిపోవడంతో వేలాది మంది రైతులు నేడు విలవిల్లాడుతున్నారు.

ఎడమకాల్వ ద్వారా చెరువును నింపితే రైతులకు మేలు

పందిళ్లపల్లి చెరువును నాగార్జునసాగర్ ఎడమకాల్వ పరిధిలోని యాద్గార్‌పల్లి మేజర్, ముల్కలకాల్వ మేజర్ల ద్వారా నింపే అవకాశం ఉంది. కానీ పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో ఈ చెరువును నింపకుండా నిర్లక్ష్యం చేశారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేడు 9గ్రామాలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం స్పందించి సాగర్‌నీటితో చెరువులు నింపాలి. మండలంలోని అన్ని మేజర్ చెరువులు నింపి ప్రజల దాహార్తి తీర్చాలి.

– నల్లమేకల వెంకులు (బాదలాపురం)